క్లుప్తంగా

ఈ-పంట నమోదుతో అనేక లాభాలు


మాట్లాడుతున్న ఏడీఏ నాగార్జున సాగర్

దక్కిలి: ఈ-పంటలో నమోదుతో అనేక లాభాలు ఉన్నాయని, ప్రతి రైతూ తాము సాగు చేసిన పంటలను నమోదు చేసుకోవాలని వెంకటగిరి ఏడీఏ నాగార్జున సాగర్ తెలిపారు. ఆయన బుధవారం దక్కిలి వ్యవసాయశాఖ కార్యాలయంలో ఈ-పంట నమోదు, కౌలు రైతుల కార్డుల పంపిణీ, పంటలకు చీడ పీడల నివారణ తదితర అంశాలపై సిబ్బందితో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ పంటలు నష్టపోయినప్పుడు నష్ట పరిహారం, పంటల బీమా పొందవచ్చని చెప్పారు. రాయితీ విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు అందుతాయని తెలిపారు. ప్రతి రైతూ తప్పనిసరిగా ఈ-పంటలో పంటలను నమోదు చేసుకునేలా చూడాలన్నారు.

ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్

సైదాపురం: ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ స్పష్టం చేశారు. ఆయన బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ ఉపాధి కూలీల సంఖ్య పెంచాలన్నారు. మండలంలో పనుల కోసం చాలా మంది నిరీక్షిస్తున్నారని తెలిపారు. విధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి పంచాయతీలోనూ ఉపాధి పనులు జరిగేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీవో చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కండలేరులో 6.259 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం నాటికి 6.259 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. కండలేరుకు సోమశిల జలాశయం నుంచి 1915 క్యూసెక్కుల నీరు చేరుతోందని పేర్కొన్నారు. అలాగే సత్యసాయిగంగ కాలువకు 165, లోలెవల్ కాలువకు 20 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

నేడు ముత్యాలమ్మ ఆలయ హుండీ లెక్కింపు

చిల్లకూరు : మండలంలోని తీర ప్రాంతమైన తూర్పుకనుపూరులో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో ఉన్న హుండీలో భక్తులు సమర్పించిన కానుకలను గురువారం లెక్కించనున్నట్లు ఈవో నవీన్‌కుమార్ తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కానుకలను లెక్కిస్తామని, ఇందులో భాగంగానే హుండీల లెక్కింపును ఆలయ ట్రస్టు బోర్డు చైర్ పర్సన్ సిద్దారెడ్డి ఇంద్రసేనమ్మ, కమిటీ సభ్యులు సమక్షంలో చేపడుతున్నామని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయంలో చేసే వివిధ రకాల పనులపై కాంట్రాక్టర్ల నుంచి సీల్డ్ టెండర్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు.

వైభవంగా చెన్నకేశవస్వామి ఆలయ వార్షికోత్సవం

పెళ్లకూరు: మండల కేంద్రమైన పెళ్లకూరులో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయం వార్షికోత్సవాన్ని బుధవారం రాయసం హృషీకేశవరావు, శ్రీలక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కలశ స్థాపన, విష్వక్సేన పూజ, హోమాలు చేశారు. ఆలయ అర్చకులు గ్రామస్తులు కలిసి స్వామి కల్యాణ మహోత్సవాన్ని చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. గ్రామస్తులు రమణారెడ్డి, మోహన్‌రెడ్డి, శ్యామ్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, కృపాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్‌లో హెచ్చరిక బోర్డులు


హెచ్చరిక బోర్డులు నాటిన అధికారులు

రాపూరు: రాపూరు పంచాయతీ మల్లమ్మగుంట, సైదాదుపల్లి, మద్దెలమడుగు గ్రామాల సమీపంలోని గూడూరు రోడ్డు, వెలుగోను రోడ్డులో జాతీయ రహదారికి అనుకుని అక్రమ లేఅవుట్లు ఏర్పాటుచేశారు. ఈ క్రమంలో నుడా అధికారుల ఆదేశాల మేరకు బుధవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. సర్వే నంబర్ 137, 138, 145, 150లో నుడా అనుమతులు లేకుండా అక్రమంగా లేఅవుట్లు వేసినట్టు పేర్కొన్నారు. వీటిలో ఎవరైనా ప్లాట్లు కొనుగోలు చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు. నుడా అధికారుల ఆదేశాల మేరకు ఈ హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశామని, వీటిని ఎవరైనా తొలగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడవ సచివాలయ కార్యదర్శులు అశోక్, పావని సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు భద్రత చేపట్టాలి



రోగుల ఆరోగ్యం కోసం కష్టపడే వైద్య సిబ్బందిపై దాడులు బాధాకరం. ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి. రోగులతో పాటు వారి బంధువులు పెద్ద సంఖ్యలో ఆస్పత్రికి వస్తుంటారు. వైద్యం చేయడంలో కొంచెం ఆలస్యమైనా సిబ్బందిపై దౌర్జన్యానికి దిగుతున్నారు. అలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలి. – డాక్టర్ శ్రావణి, పీహెచ్‌సీ, సైదాపురం



ప్రత్యేక రక్షణ కల్పించాలి



ప్రభుత్వ వైద్యశాలలో రాత్రిళ్లు విధులు నిర్వహించే మహిళా వైద్యులకు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలి. పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టాలి. కోల్‌కతాలో వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడికి ఉరిశిక్ష వేయాలి. మహిళలపై దాడులకు పాల్పడే వారికి ఉరి శిక్ష పడుతుందని భయం కలిగేలా న్యాయస్థానం తీర్పు ఇవ్వాలి. – డాక్టర్ మీజూరు చంద్రకళ, సూపరింటెండెంట్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నాయుడుపేట

పూల ధరలకు రెక్కలు


గూడూరులోని పూలమార్కెట్


మార్కెట్ అమ్మకాలకు సిద్ధంగా ఉన్న పూలు

- శుభకార్యాలతో పెరిగిన గిరాకీ
- బెంబేలెత్తుతున్న సామాన్యులు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

శుభ, అశుభ కార్యాల్లో పూలను తప్పనిసరిగా వినియోగిస్తారు. దేవుడికి పూజ చేసేటప్పుడు పూలు తప్పనిసరి. మహిళలు ప్రతి రోజూ జడలో పూలు పెట్టుకుని మురిసిపోతారు. శ్రావణ మాసం, గృహ ప్రవేశాలు, పెళ్లిళ్ల ముహూర్తాలు అన్నీ ఒకేసారి కలిసి రావడంతో పూల ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో పూలు కొనాలంటే సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. గతంలో మూర రూ.10లు ఉండగా నెల నుంచి రూ.15 నుంచి రూ.20 వరకు పెరిగింది. చిన్న శుభకార్యం చేసినా పూల కోసం రూ.10 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. – చిల్లకూరు

గూడూరు డివిజన్‌లో ఎక్కువగా గూడూరు మండలం తిప్పవరప్పాడు, కోట మండలం కేశవరం, చిట్టేడు ప్రాంతాల్లో తక్కువ మంది రైతులు మాత్రమే పూల సాగు చేస్తున్నారు. ఇందులో మల్లె, కనకాంబరం, రోజా, సంపెంగ తదితర పూల తోటలు ఉన్నాయి. పూల సాగుపై ఉద్యాన శాఖ రాయితీలు కల్పిస్తున్నప్పటికీ అవగాహన లేకపోవడంతో ఎక్కువ మంది రైతులు పూల సాగుపై దృష్టి పెట్టడం లేదు. ఈ క్రమంలో చెన్నై, బెంగళూరు ప్రాంతాల నుంచి పూలను దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. తక్కువ మొత్తంలో మార్కెట్‌కు పూలు వస్తుండడం, డిమాండ్ ఎక్కువగా ఉంటుండడంతో సీజన్‌లో విపరీతంగా ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా పెళ్లి మండపంలో పూల డెకరేషన్‌కు ప్రాధాన్యత ఇస్తారు. వివిధ రకాల పూల మండపాలను ఎంపిక చేసుకునేందుకు ఇష్టపడుతుంటారు. దీంతో బయట ప్రాంతాల నుంచి పూలను కొనుగోలు చేసి తీసుకురావాల్సి ఉండడంతో భారీగానే ఛార్జ్ చేస్తుంటారు. మూడు నెలల వరకు ఇదే ధరలు కొనసాగే అవకాశం ఉండడంతో సామాన్యుడు పూల జోలికి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. సెప్టెంబర్ నెలలో వినాయక చవితి, అక్టోబర్‌లో విజయదశమి, దీపావళి, నవంబర్‌లో కార్తీక మాసం కావడంతో పూల ధరలు నిలకడగా ఉండడమే కాకుండా ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నారు.

మార్కెట్‌లో పూలధరలు	
బంతిపూలు కేజీ	రూ.150
రోజాపూలు కేజీ	రూ.250
మల్లెపూలు కేజీ	రూ.180
కనకాంబరం కేజీ	రూ.300

పూల ధరలు పెరిగి పోయాయి



స్థానికంగా పూలతోటలు లేవు. బయటి ప్రాంతాల నుంచి పూలను తీసుకురావాల్సి వస్తోంది. దీంతో పూల దుకాణం వారు ఇష్టానుసారంగా ధరలు పెంచేస్తున్నారు. ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు పండగలు, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు ఉండడంతో మూర పూలు రూ.20 నుంచి రూ.30 వరకు అమ్ముతున్నారు. దేవుని పటాలకు కూడా పూలు పెట్టలేని స్థితిలో ఉన్నాం. – భువనేశ్వరి, గృహిణి, వాకాడు

పూలతోటలు సాగు చేసే వారు లేరు



గూడూరు డివిజన్‌లోని పలు మండలాల్లో అరసెంటు, సెంటు భూముల్లో మాత్రమే పూలసాగు చేపడుతున్నారు. పూల సాగుపై రైతులు దృష్టి పెడితే బయట ప్రాంతాల నుంచి పూలు దిగుమతి చేసుకోవాల్సిన అవసరం ఉండదు. చెన్నై, బెంగళూరు నుంచి పూలను దిగుమతి చేసుకోవడం వల్ల లగేజ్ చార్జీలతో కలుపుకుని విక్రయించాల్సి వస్తుంది. దీంతో ధరలు తగ్గించలేకున్నాం. – బాషా, పూల దుకాణదారుడు, కోట

వాడివేడిగా మండల సమావేశం


ఏవోను ప్రశ్నిస్తున్న సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి

దొరవారిసత్రం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ ఆధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. పలువురు సర్పంచులు వివిధ సమస్యలపై అధికారులను నిలదీశారు. ప్రజలు, పశువులు, మూగజీవాలకు సరైన వైద్యం అందడం లేదని ఆరోపించారు. పథకాలకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ వివరాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియజేయడం లేదని నెల్లూరుపల్లి, అక్కరపాక, తొగరాముడి సర్పంచులు గోపిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్‌నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేపూడి సర్పంచ్ మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో బడికి వెళ్లని పిల్లలు ఎంతోమంది ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఎంఈవో కృష్ణయ్యను ప్రశ్నించారు. నెల్లూరుపల్లిలోని ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో పశువులు లోనికి వస్తున్నాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎంపీపీ మండల గ్రాంట్ నుంచి నిధులు కేటాయించి ప్రహరీ గోడ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సింగనాలత్తూరు పంచాయతీలో మూడు అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా ఒక్కదానికీ పక్కాభవనం లేదని సర్పంచ్ మణి వాపోయారు. తొగరాముడి పీహెచ్‌సీ 24 గంటల ఆస్పత్రి అయినా సాయంత్రం 4 గంటలకు సిబ్బంది వెళ్లిపోతున్నారని తెలిపారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్, తహసీల్దార్ శైలకుమారి, ఎంపీడీవో రఘురామయ్య, డీఎల్‌డీవో వెంకటశేషయ్య, సీడీపీవో శారదాంబ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి


ఎంఈవోకు వినతి పత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

రాపూరు: ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ 257 జిల్లా అధ్యక్షుడు దశరథరామయ్య, జిల్లా కార్యదర్శి హజరత్తయ్య, జిల్లా కౌన్సిలర్ హజరత్ డిమాండ్ చేశారు. రాపూరు షాదీ మంజిల్‌లో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యకవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా నాగేంద్రకుమార్, ప్రధాన కార్యదర్శిగా సుబ్బయ్య, గౌరవాధ్యక్షుడిగా నర్సారెడ్డి, ఉపాధ్యక్షులుగా సర్దార్, ఏలేనా, పార్వతి, కార్యదర్శులుగా ప్రసాద్‌రెడ్డి, జ్యోతి, ఉదయభాస్కర్, అనిత, జిల్లా కౌన్సిలర్‌గా హజరత్తయ్య, తిరుపతి, సందాని, ఆడిట్ కమిటీ సభ్యులుగా వెంకట్రావు, శ్రీదేవి, అకడమిక్ కమిటీ సభ్యులుగా లక్ష్మీనారాయణ, సతీష్, వరప్రసాద్ గుప్త, మల్లికార్జున, ఫరూక్, ప్రసాద్ ఎంపికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ సీపీఎస్, జీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని, ఉద్యోగులకు లోన్లు మంజూరు చేయాలని కోరారు. జీవో నంబర్ 117 రద్దు చేయాలని, ఉద్యోగులకు 12వ పీఆర్‌సీ అమలు కమిటీ వేసి మధ్యంతర భృతి ఇవ్వాలన్నారు. అనంతరం ఎంఈవో జిలానికి వినతి పత్రం అందజేశారు.

నేత్రపర్వంగా విగ్రహ ప్రతిష్ట


ప్రత్యేక అలంకరణలో ఆలయం, హోమం చేస్తున్న వేద పండితులు

సైదాపురం: మండలంలోని పెరుమాళ్లపాడులో శ్రీమల్లీశ్వరస్వామి నూతన విగ్రహ ప్రతిష్టను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని పూలతో సుందరంగా అలంకరించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణలు, భక్తుల జయజయ ధ్వానాలు, మంగళ వాయిద్యాల నడుమ శివపార్వతుల కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. అన్నదానం చేశారు.

గ్రామీణులకు మెరుగైన వైద్యం అందించాలి


రికార్డులను పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు

చిల్లకూరు : గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు డీపీఎంవో డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన బుధవారం చిల్లకూరు పీహెచ్‌సీ పరిధిలోని ఓడూరు ఆరోగ్య ఉప కేంద్రంలో తనిఖీలు చేపట్టారు. అలాగే గ్రామంలో రక్త హీనత ఉన్న వారితో మాట్లాడారు. వైద్య సిబ్బంది మందులు ఇస్తున్నారా..? గర్భిణులను ప్రతి నెలా ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అలాగే పుట్టిన బిడ్డలకు వ్యాధి నిరోధక టీకాలు వేయిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఉప కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో వైద్యులు, వైద్య సిబ్బందితో సమీక్షించారు. మారుమూల పల్లెలకు సైతం వెళ్లి వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు చేయించి తల్లి, బిడ్డ క్షేమంగా ఉండేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌వో నాగేంద్రకుమార్, డీపీహెచ్‌ఎన్‌వో బేబిరాణి, డీపీవో ప్రకాష్, స్థానిక వైద్యులు షాలోమ్ అరాఫత్, పాల్ జాన్సన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల స్వాధీనం


మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను అడ్డుకుంటున్న అధికారులు

బాలాయపల్లి (సైదాపురం): మండలంలోని కడగుంట, నిండలి గ్రామ సమీపం కైవల్యా నది పరివాహ ప్రాంతం నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను తహసీల్దార్ కేవీఆర్‌ప్రసాద్, పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ కడగుంట గ్రామ చెరువు నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని సమాచారం అందిందన్నారు. దీంతో దాడులు చేశామని తెలిపారు. కొన్ని ట్రాక్టర్లు వెళ్లిపోయాయని, రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. మొదటి తప్పుగా యజమానులకు రూ.2 వేలు జరిమానా విధించామన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక, మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గ్రామంలో దండోరా వేయించారు. ఆర్‌ఐ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార సొసైటీ సభ్యులు బీమా చేయించుకోవాలి

చిల్లకూరు : చెరువులు, కుంటల్లో చేపలు పట్టుకుని జీవనం సాగించే మత్స్యకారులు సొసైటీలుగా ఏర్పడి మత్స్యశాఖలో రిజిస్టర్‌తో పాటు బీమా చేయించుకోవాలని మత్స్యశాఖాధికారి రఘుబాబు తెలిపారు. ఆయన బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలోని పలు చెరువుల్లో చేపలు పట్టుకునే మత్స్యకారులు సొసైటీలుగా ఏర్పడి సభ్యత్వాలను తీసుకున్నారని తెలిపారు. వారికి ఇప్పటికే మత్స్యశాఖ గుర్తింపు కార్డులు అందజేసినట్టు పేర్కొన్నారు. వారు రూ.15 చెల్లించి బీమా చేయించుకోవాలని, ప్రమాదవశాత్తు మృతి చెందితే కుటుంబానికి రూ 5 లక్షల వరకు పరిహారం అందుతుందని తెలిపారు.


ప్రభుత్వ ఆదేశాలు రాగానే మత్స్యకార భృతి

– తిరుపతి జిల్లా మత్స్యశాఖ జేడీ నాగరాజ

సాక్షి ఎఫెక్ట్..



వాకాడు : నెల రోజులుగా సముద్రంపై ప్రతికూల వాతావరణం నెలకొనడంతో చేపల వేట సాగడం లేదు. ఒక్క చేప కూడా దొరక్కపోవడంతో మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాలను తెలియజేస్తూ ఈ నెల 26న సాక్షి దినపత్రికలో 'హోరు గాలి.. బోటు ఖాళీ' అన్న శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై జిల్లా మత్స్యశాఖ జేడీ నాగరాజ బుధవారం స్పందించారు. వాకాడు మండలంలోని సముద్ర తీర ప్రాంత గ్రామాలైన తూపిలిపాళెం, కొండూరుపాళెం, దుగ్గరాజపట్నం, అంజలాపురం, శ్రీనివాసపురం, పులింజేరివారిపాళెం, ఓడపాళెం, వైట్‌కుప్పం, మొనపాళెం, చినతోట, పూడికుప్పం, రాయిదొరువు, నవాబుపేట గ్రామాల్లో సుమారు 6 వేల మంది మత్స్యకారులు సముద్రంలో చేపల వేట ద్వారా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. నెల రోజులుగా సముద్రంపై ఏర్పడిన ప్రతికూల వాతావరణం, తుపాన్ తదితరాల వల్ల విపరీతమైన గాలి, ఆటుపోట్లతో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లడంలేదన్నారు. ఈ ఏడాది మత్స్యకారులకు అందాల్సిన వేట విరామ భృతి వివరాలు అధికారులకు పంపించామని వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాలు రాగానే క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు భృతి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



గ్రామాల్లో మినీ గోకులాల ఏర్పాటు


క్షేత్ర సహాయకులతో సమీక్షిస్తున్న ఏపీడీ వరప్రసాద్‌రావు

చిల్లకూరు : గ్రామీ ప్రాంతాల్లో ఉన్న పాడి రైతులకు ప్రభుత్వం రాయితీపై మినీ గోకులాలు నిర్మించి ఇస్తోందని ఉపాధి ఏపీడీ వరప్రసాద్‌రావు తెలిపారు. వీటిపై రైతులకు అవగాహన కల్పించాలని క్షేత్ర సహాయకులను ఆదేశించారు. ఆయన బుధవారం స్థానిక ఎంపీడీతవో కార్యాలయంలో మండలంలోని ఉపాధి క్షేత్ర సహాయకులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలోనూ అవసరమైన వారికి జాబ్ కార్డులు ఇవ్వాలని సూచించారు. అలాగే పనులు కల్పించాలని ఆదేశించారు. ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గోకులాలు నిర్మించుకునే రైతులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను స్థానిక పశు వైద్యులు అందజేయాలని, పూర్తి వివరాలను దరఖాస్తులో పొందుపరిచి అందిస్తే గోకులాలకు నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఏపీవో గిరి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీ పాల్గొన్నారు.

చెరువు కట్ట పనులకు గ్రీన్ సిగ్నల్

- వైఎస్సార్ సీపీ నేత పనులు చేస్తున్నాడని టీడీపీ నేతల అక్కసు
- ఇసుక తరలింపునకు అనుమతి లేదని పనుల నిలిపివేత
- కలెక్టర్ చొరవతో ధర్నా విరమించుకున్న రైతులు


పెళ్లకూరు పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న మూడు మండలాలకు చెందిన పోలీస్ వాహనాలు

పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరు పెద్ద చెరువు అభివృద్ధి పనులకు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. టీడీపీ ప్రభుత్వంలో చెరువుకట్ట అభివృద్ధి పనులను డీసీసీబీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ నేత కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి రూ.38 లక్షలకు టెండర్ విధానంలో చేజిక్కించుకోవడాన్ని వారు జీర్ణించుకోలేకపోయారు. పనులకు ఆటంకం కలిగించేలా పని ప్రదేశంలో ఉన్న ఇసుకకు బిల్లులు లేవంటూ పోలీసులపై ఒత్తిడి చేసి కేసు నమోదు చేయించారు. అంతటితో ఆగక ఇసుకను సీజ్ చేయించి పనులను నిలిపేశారు. సకాలంలో పనులు పూర్తికాకపోతే లోతట్టు ప్రాంత పొలాలు వర్షపు నీటిలో మునుగుతాయని గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేసి ధర్నాకు సిద్ధమయ్యారు. అదే సమయంలో ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, సర్పంచ్ పగడాల హరిబాబురెడ్డి బుధవారం తిరుపతిలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిశారు. ఇక్కడి పరిస్థితిని వివరించారు. స్పందించిన కలెక్టర్ పని ప్రదేశంలో ఉన్న ఇసుకకు చలానా కట్టించి పనులు కొనసాగించుకునేలా చూడాలని తహసీల్దార్ ద్వారకానాథ్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. దీంతో రైతులు ధర్నాను విరమించుకున్నారు. రైతులు ధర్నా చేపడుతున్నారన్న సమాచారం అందుకున్న నాయుడుపేట సీఐ సంగమేశ్వరరావు దొరవారిసత్రం, ఓజిలి, నాయుడుపేట పోలీస్‌స్టేషన్ల నుంచి అదనపు బలగాలను పెళ్లకూరుకు తరలించారు. రైతులు ధర్నా విరమించుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

కండలేరు-శ్రీసిటీ పైపులైన్‌కు భూముల పరిశీలన



భూములను పరిశీలిస్తున్న భూ సేకరణ కలెక్టర్ కేపీ నరసింహులు, వెలికల్లు గ్రామ సభలో తహసీల్దార్

దక్కిలి : రాపూరు మండలంలోని కండలేరు నుంచి తిరుపతి జిల్లా శ్రీసిటీ వరకు నిర్మించనున్న పైపులైన్‌కు భూ సేకరణకు సంబంధించి బుధవారం అధికారులు దక్కిలి మండలంలోని పలు గ్రామాల్లో రైతుల భూములను పరిశీలించారు. ఇప్పటి వరకు ప్రభుత్వ భూముల్లో పైపులైన్ నిర్మాణం పూర్తయింది. అక్కడక్కడా రైతులు, ప్రయివేటు వ్యక్తులు నిర్మించిన భవనాలు, వివిధ ఆలయాలకు సంబంధించిన భూముల్లో పైపులైను నిర్మించాల్సి ఉంది. ఈ క్రమంలో పలు శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించారు. ఏపీఐఐసీ ఆదేశాల మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ సేకరణ) కేపీ నరసింహులు, తహసీల్దార్ ఎం.శ్రీనివాసులు తదితరులు పట్టా, ప్రభుత్వ, సెటిల్‌మెంట్ భూములను పరిశీలించారు.

వెలికల్లులో ఆలయాన్ని తొలగించొద్దు

కండలేరు -శ్రీసిటీ వరకు మంచినీటి పైపులైను నిర్మాణంలో భాగంగా వెలికల్లు వద్ద ఉన్న ఆంజనేయ స్వామి ఆలయాన్ని తొలగించవద్దని గ్రామస్తులు కోరారు. వెలికల్లులో బుధవారం నిర్వహించిన గ్రామసభలో పలువురు రైతులు, గ్రామస్తులు మాట్లాడారు. రైతులకు సబంధించిన భూములు నష్టపోతే వారికి నష్టపరిహారం ప్రభుత్వం ఇస్తుందని, ఆలయాలు దగ్గర పైపులైన్ అలైన్‌మెంట్‌ను మార్పులు చేస్తామని, ఇళ్లు, ప్రహరీ గోడలు కోల్పోతే వారందరికీ ప్రభుత్వం పరిహారం ఇస్తుందని అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం జరిగింది. భూముల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ సుబ్రమణ్యం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



క్లుప్తంగా

ఈ-పంట నమోదుతో అనేక లాభాలు



మాట్లాడుతున్న ఏడీఏ నాగార్జున సాగర్

దక్కిలి: ఈ-పంటలో నమోదుతో అనేక లాభాలు ఉన్నాయని, ప్రతి రైతూ తాము సాగు చేసిన పంటలను నమోదు చేసుకోవాలని వెంకటగిరి ఏడీఏ నాగార్జున సాగర్ తెలిపారు. ఆయన బుధవారం దక్కిలి వ్యవసాయశాఖ కార్యాలయంలో ఈ-పంట నమోదు, కౌలు రైతుల కార్డుల పంపిణీ, పంటలకు చీడ పీడల నివారణ తదితర అంశాలపై సిబ్బందితో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ పంటలు నష్టపోయినప్పుడు నష్ట పరిహారం, పంటల బీమా పొందవచ్చని చెప్పారు. రాయతీ విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు అందుతాయని తెలిపారు. ప్రతి రైతూ తప్పనిసరిగా ఈ-పంటలో పంటలను నమోదు చేసుకునేలా చూడాలన్నారు.

ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్

సైదాపురం: ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ స్పష్టం చేశారు. ఆయన బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ ఉపాధి కూలీల సంఖ్య పెంచాలన్నారు. మండలంలో పనుల కోసం చాలా మంది నిరీక్షిస్తున్నారని తెలిపారు. విధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి పంచాయతీలోనూ ఉపాధి పనులు జరిగేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీవో చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కండలేరులో 6.259 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం నాటికి 6.259 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. కండలేరుకు సోమశిల జలాశయం నుంచి 1915 క్యూసెక్కుల నీరు చేరుతోందని పేర్కొన్నారు. అలాగే సత్యసాయిగంగ కాలువకు 165, లోలెవల్ కాలువకు 20 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

నేడు ముత్యాలమ్మ ఆలయ హుండీ లెక్కింపు

చిల్లకూరు : మండలంలోని తీర ప్రాంతమైన తూర్పుకనుపూరులో వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో ఉన్న హుండీలో భక్తులు సమర్పించిన కానుకలను గురువారం లెక్కించనున్నట్టు ఈవో నవీన్‌కుమార్ తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కానుకలను లెక్కిస్తామని, ఇందులో భాగంగానే హుండీల లెక్కింపును ఆలయ ట్రస్టు బోర్డు చైర్ పర్సన్ సిద్దారెడ్డి ఇంద్రసేనమ్మ, కమిటీ సభ్యులు సమక్షంలో చేపడుతున్నామని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయంలో చేసే వివిధ రకాల పనులపై కాంట్రాక్టర్ల నుంచి సీల్డ్ టెండర్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు.

వైభవంగా చెన్నకేశవస్వామి ఆలయ వార్షికోత్సవం

పెళ్లకూరు: మండల కేంద్రమైన పెళ్లకూరులో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయం వార్షికోత్సవాన్ని బుధవారం రాయసం హృషీకేశవరావు, శ్రీలక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కలశ స్థాపన, విష్వక్సేన పూజ, హోమాలు చేశారు. ఆలయ అర్చకులు గ్రామస్తులు కలిసి స్వామి కల్యాణ మహోత్సవాన్ని చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. గ్రామస్తులు రమణారెడ్డి, మోహన్‌రెడ్డి, శ్యామ్‌రెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, కృపాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్‌లో హెచ్చరిక బోర్డులు



హెచ్చరిక బోర్డులు నాటిన అధికారులు

రాపూరు: రాపూరు పంచాయతీ మల్లమ్మగుంట, సైదాదుపల్లి, మద్దెలమడుగు గ్రామాల సమీపంలోని గూడూరు రోడ్డు, వెలుగోను రోడ్డులో జాతీయ రహదారికి అనుకుని అక్రమ లేఅవుట్లు ఏర్పాటుచేశారు. ఈ క్రమంలో నుడా అధికారుల ఆదేశాల మేరకు బుధవారం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. సర్వే నంబర్ 137, 138, 145, 150లో నుడా అనుమతులు లేకుండా అక్రమంగా లేఅవుట్లు వేసినట్టు పేర్కొన్నారు. వీటిలో ఎవరైనా ప్లాట్లు కొనుగోలు చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు. నుడా అధికారుల ఆదేశాల మేరకు ఈ హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశామని, వీటిని ఎవరైనా తొలగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడవ సచివాలయ కార్యదర్శులు అశోక్, పావని సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు భద్రత చేపట్టాలి



రోగుల ఆరోగ్యం కోసం కష్టపడే వైద్య సిబ్బందిపై దాడులు బాధాకరం. ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి. రోగులతో పాటు వారి బంధువులు పెద్ద సంఖ్యలో ఆస్పత్రికి వస్తుంటారు. వైద్యం చేయడంలో కొంచెం ఆలస్యమైనా సిబ్బందిపై దౌర్జన్యానికి దిగుతున్నారు. అలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలి. – డాక్టర్ శ్రావణి, పీహెచ్‌సీ, సైదాపురం



ప్రత్యేక రక్షణ కల్పించాలి



ప్రభుత్వ వైద్యశాలలో రాత్రిళ్ల విధులు నిర్వహించే మహిళా వైద్యులకు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలి. పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టాలి. కోల్‌కతాలో వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడికి ఉరిశిక్ష వేయాలి. మహిళలపై దాడులకు పాల్పడే వారికి ఉరి శిక్ష పడుతుందని భయం కలిగేలా న్యాయస్థానం తీర్పు ఇవ్వాలి. – డాక్టర్ మీజూరు చంద్రకళ, సూపరింటెండెంట్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నాయుడుపేట

పూల ధరలకు రెక్కలు



గూడూరులోని పూలమార్కెట్



మార్కెట్ అమ్మకాలకు సిద్ధంగా ఉన్న పూలు

- శుభకార్యాలతో పెరిగిన గిరాకీ
- బెంబేలెత్తుతున్న సామాన్యులు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

శుభ, అశుభ కార్యాల్లో పూలను తప్పనిసరిగా వినియోగిస్తారు. దేవుడికి పూజ చేసేటప్పుడు పూలు తప్పనిసరి. మహిళలు ప్రతి రోజూ జడలో పూలు పెట్టుకుని మురిసిపోతారు. శ్రావణ మాసం, గృహ ప్రవేశాలు, పెళ్లిళ్ల ముహూర్తాలు అన్నీ ఒకేసారి కలిసి రావడంతో పూల ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో పూలు కొనాలంటే సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. గతంలో మూర రూ.10లు ఉండగా నెల నుంచి రూ.15 నుంచి రూ.20 వరకు పెరిగింది. చిన్న శుభకార్యం చేసినా పూల కోసం రూ.10 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది.

– చిల్లకూరు

గూడూరు డివిజన్‌లో ఎక్కువగా గూడూరు మండలం తిప్పవరప్పాడు, కోట మండలం కేశవరం, చిట్టేడు ప్రాంతాల్లో తక్కువ మంది రైతులు మాత్రమే పూల సాగు చేస్తున్నారు. ఇందులో మల్లె, కనకాంబరం, రోజా, సంపెంగ తదితర పూల తోటలు ఉన్నాయి. పూల సాగుపై ఉద్యాన శాఖ రాయితీలు కల్పిస్తున్నప్పటికీ అవగాహన లేకపోవడంతో ఎక్కువ మంది రైతులు పూల సాగుపై దృష్టి పెట్టడం లేదు. ఈ క్రమంలో చెన్నై, బెంగళూరు ప్రాంతాల నుంచి పూలను దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. తక్కువ మొత్తంలో మార్కెట్‌కు పూలు వస్తుండడం, డిమాండ్ ఎక్కువగా ఉంటుండడంతో సీజన్‌లో విపరీతంగా ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా పెళ్లి మండపంలో పూల డెకరేషన్‌కు ప్రాధాన్యత ఇస్తారు. వివిధ రకాల పూల మండపాలను ఎంపిక చేసుకునేందుకు ఇష్టపడుతుంటారు. దీంతో బయట ప్రాంతాల నుంచి పూలను కొనుగోలు చేసి తీసుకురావాల్సి ఉండడంతో భారీగానే ఛార్జ్ చేస్తుంటారు. మూడు నెలల వరకు ఇదే ధరలు కొనసాగే అవకాశం ఉండడంతో సామాన్యుడు పూల జోలికి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. సెప్టెంబర్ నెలలో వినాయక చవితి, అక్టోబర్‌లో విజయదశమి, దీపావళి, నవంబర్‌లో కార్తీక మాసం కావడంతో పూల ధరలు నిలకడగా ఉండడమే కాకుండా ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నారు.

మార్కెట్‌లో పూలధరలు	
బంతిపూలు కేజీ	రూ.150
రోజాపూలు కేజీ	రూ.250
మల్లెపూలు కేజీ	రూ.180
కనకాంబరం కేజీ	రూ.300

పూల ధరలు పెరిగి పోయాయి




స్థానికంగా పూలతోటలు లేవు. బయటి ప్రాంతాల నుంచి పూలను తీసుకురావాల్సి వస్తోంది. దీంతో పూల దుకాణం వారు ఇష్టానుసారంగా ధరలు పెంచేస్తున్నారు. ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు పండగలు, పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు ఉండడంతో మూర పూలు రూ.20 నుంచి రూ.30 వరకు అమ్ముతున్నారు. దేవుని పటాలకు కూడా పూలు పెట్టలేని స్థితిలో ఉన్నాం.
– భువనేశ్వరి, గృహిణి, వాకాడు

పూలతోటలు సాగు చేసే వారు లేరు



గూడూరు డివిజన్‌లోని పలు మండలాల్లో అరసెంటు, సెంటు భూముల్లో మాత్రమే పూలసాగు చేపడుతున్నారు. పూల సాగుపై రైతులు దృష్టి పెడితే బయట ప్రాంతాల నుంచి పూలు దిగుమతి చేసుకోవాల్సిన అవసరం ఉండదు. చెన్నై, బెంగళూరు నుంచి పూలను దిగుమతి చేసుకోవడం వల్ల లగేజ్ చార్జీలతో కలుపుకుని విక్రయించాల్సి వస్తుంది. దీంతో ధరలు తగ్గించలేకున్నాం.
– బాషా, పూల దుకాణదారుడు, కోట



గ్రామాల్లో మినీ గోకులాల ఏర్పాటు



క్షేత్ర సహాయకులతో సమీక్షిస్తున్న ఏపీడీ వరప్రసాద్‌రావు

చిల్లకూరు : గ్రామీ ప్రాంతాల్లో ఉన్న పాడి రైతులకు ప్రభుత్వం రాయితీపై మినీ గోకులాలు నిర్మించి ఇస్తోందని ఉపాధి ఏపీడీ వరప్రసాద్‌రావు తెలిపారు. వీటిపై రైతులకు అవగాహన కల్పించాలని క్షేత్ర సహాయకులను ఆదేశించారు. ఆయన బుధవారం స్థానిక ఎంపీడీతవో కార్యాలయంలో మండలంలోని ఉపాధి క్షేత్ర సహాయకులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలోనూ అవసరమైన వారికి జాబ్ కార్డులు ఇవ్వాలని సూచించారు. అలాగే పనులు కల్పించాలని ఆదేశించారు. ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గోకులాలు నిర్మించుకునే రైతులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను స్థానిక పశు వైద్యులు అందజేయాలని, పూర్తి వివరాలను దరఖాస్తులో పొందుపరిచి అందిస్తే గోకులాలకు నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఏపీవో గిరి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీ పాల్గొన్నారు.

వాడివేడిగా మండల సమావేశం



ఏవోను ప్రశ్నిస్తున్న సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి

దొరవారిసత్రం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ ఆధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. పలువురు సర్పంచులు వివిధ సమస్యలపై అధికారులను నిలదీశారు. ప్రజలు, పశువులు, మూగజీవాలకు సరైన వైద్యం అందడం లేదని ఆరోపించారు. పథకాలకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ వివరాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియజేయడం లేదని నెల్లూరుపల్లి, అక్కరపాక, తొగరాముడి సర్పంచులు గోపిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్‌నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేపూడి సర్పంచ్ మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో బడికి వెళ్లని పిల్లలు ఎంతోమంది ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఎంఈవో కృష్ణయ్యను ప్రశ్నించారు. నెల్లూరుపల్లిలోని ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో పశువులు లోనికి వస్తున్నాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎంపీపీ మండల గ్రాంట్ నుంచి నిధులు కేటాయించి ప్రహరీ గోడ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సింగనాలత్తూరు పంచాయతీలో మూడు అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా ఒక్కదానికీ పక్కాభవనం లేదని సర్పంచ్ మణి వాపోయారు. తొగరాముడి పీహెచ్‌సీ 24 గంటల ఆస్పత్రి అయినా సాయంత్రం 4 గంటలకు సిబ్బంది వెళ్లిపోతున్నారని తెలిపారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్, తహసీల్దార్ శైలకుమారి, ఎంపీడీవో రఘురామయ్య, డీఎల్‌డీవో వెంకటశేషయ్య, సీడీపీవో శారదాంబ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



ఎంఈవోకు వినతి పత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

రాపూరు: ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ 257 జిల్లా అధ్యక్షుడు దశరథరామయ్య, జిల్లా కార్యదర్శి హజరత్తయ్య, జిల్లా కౌన్సిలర్ హజరత్ డిమాండ్ చేశారు. రాపూరు షాదీ మంజిల్‌లో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యకవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా నాగేంద్రకుమార్, ప్రధాన కార్యదర్శిగా సుబ్బయ్య, గౌరవాధ్యక్షుడిగా నర్సారెడ్డి, ఉపాధ్యక్షులుగా సర్దార్, ఏలేనా, పార్వతి, కార్యదర్శులుగా ప్రసాద్‌రెడ్డి, జ్యోతి, ఉదయభాస్కర్, అనిత, జిల్లా కౌన్సిలర్‌గా హజరత్తయ్య, తిరుపతి, సందాని, ఆడిట్ కమిటీ సభ్యులుగా వెంకట్రావు, శ్రీదేవి, అకడమిక్ కమిటీ సభ్యులుగా లక్ష్మీనారాయణ, సతీష్, వరప్రసాద్ గుప్త, మల్లికార్జున, ఫరూక్, ప్రసాద్ ఎంపికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ సీపీఎస్, జీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని, ఉద్యోగులకు లోన్లు మంజూరు చేయాలని కోరారు. జీవో నంబర్ 117 రద్దు చేయాలని, ఉద్యోగులకు 12వ పీఆర్‌సీ అమలు కమిటీ వేసి మధ్యంతర భృతి ఇవ్వాలన్నారు. అనంతరం ఎంఈవో జిలానికి వినతి పత్రం అందజేశారు.

నేత్రపర్వంగా విగ్రహ ప్రతిష్ట





ప్రత్యేక అలంకరణలో ఆలయం, హోమం చేస్తున్న వేద పండితులు

సైదాపురం: మండలంలోని పెరుమాళ్లపాడులో శ్రీమల్లీశ్వరస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని పూలతో సుందరంగా అలంకరించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణలు, భక్తుల జయజయ ధ్వానాలు, మంగళ వాయిద్యాల నడుమ శివపార్వతుల కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. అన్నదానం చేశారు.

గ్రామీణులకు మెరుగైన వైద్యం అందించాలి



రికార్డులను పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు

చిల్లకూరు : గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు డీపీఎంవో డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన బుధవారం చిల్లకూరు పీహెచ్‌సీ పరిధిలోని ఓడూరు ఆరోగ్య ఉప కేంద్రంలో తనిఖీలు చేపట్టారు. అలాగే గ్రామంలో రక్త హీనత ఉన్న వారితో మాట్లాడారు. వైద్య సిబ్బంది మందులు ఇస్తున్నారా..? గర్భిణులను ప్రతి నెలా ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అలాగే పుట్టిన బిడ్డలకు వ్యాధి నిరోధక టీకాలు వేయిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఉప కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో వైద్యులు, వైద్య సిబ్బందితో సమీక్షించారు. మారుమూల పల్లెలకు సైతం వెళ్లి వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు చేయించి తల్లి, బిడ్డ క్షేమంగా ఉండేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌వో నాగేంద్రకుమార్, డీపీహెచ్‌ఎన్‌వో బేబిరాణి, డీపీవో ప్రకాష్, స్థానిక వైద్యులు షాలోమ్ అరాఫత్, పాల్ జాన్సన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల స్వాధీనం



మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను అడ్డుకుంటున్న అధికారులు

బాలాయపల్లి (సైదాపురం): మండలంలోని కడగుంట, నిండలి గ్రామ సమీపం కైవల్యా నది పరివాహ ప్రాంతం నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను తహసీల్దార్ కేవీఆర్‌ప్రసాద్, పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ కడగుంట గ్రామ చెరువు నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని సమాచారం అందిందన్నారు. దీంతో దాడులు చేశామని తెలిపారు. కొన్ని ట్రాక్టర్లు వెళ్లిపోయాయని, రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. మొదటి తప్పుగా యజమానులకు రూ.2 వేలు జరిమానా విధించామన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక, మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గ్రామంలో దండోరా వేయించారు. ఆర్ఐ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార సొసైటీ సభ్యులు బీమా చేయించుకోవాలి

చిల్లకూరు : చెరువులు, కుంటల్లో చేపలు పట్టుకుని జీవనం సాగించే మత్స్యకారులు సొసైటీలుగా ఏర్పడి మత్స్యశాఖలో రిజిస్టర్‌తో పాటు బీమా చేయించుకోవాలని మత్స్యశాఖాదికారి రఘుబాబు తెలిపారు. ఆయన బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలోని పలు చెరువుల్లో చేపలు పట్టుకునే మత్స్యకారులు సొసైటీలుగా ఏర్పడి సభ్యత్వాలను తీసుకున్నారని తెలిపారు. వారికి ఇప్పటికే మత్స్యశాఖ గుర్తింపు కార్డులు అందజేసినట్టు పేర్కొన్నారు. వారు రూ.15 చెల్లించి బీమా చేయించుకోవాలని, ప్రమాదవశాత్తు మృతి చెందితే కుటుంబానికి రూ 5 లక్షల వరకు పరిహారం అందుతుందని తెలిపారు.

చెరువు కట్ట పనులకు గ్రీన్ సిగ్నల్

- వైఎస్సార్ సీపీ నేత పనులు చేస్తున్నాడని టీడీపీ నేతల అక్కసు
- ఇసుక తరలింపునకు అనుమతి లేదని పనుల నిలిపివేత
- కలెక్టర్ చొరవతో ధర్నా విరమించుకున్న రైతులు



పెళ్లకూరు పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న మూడు మండలాలకు చెందిన పోలీస్ వాహనాలు

పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరు పెద్ద చెరువు అభివృద్ధి పనులకు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. టీడీపీ ప్రభుత్వంలో చెరువుకట్ట అభివృద్ధి పనులను డీసీసీబీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ నేత కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి రూ.38 లక్షలకు టెండర్ విధానంలో చేజిక్కించుకోవడాన్ని వారు జీర్ణించుకోలేకపోయారు. పనులకు ఆటంకం కలిగించేలా పని ప్రదేశంలో ఉన్న ఇసుకకు బిల్లులు లేవంటూ పోలీసులపై ఒత్తిడి చేసి కేసు నమోదు చేయించారు. అంతటితో ఆగక ఇసుకను సీజ్ చేయించి పనులను నిలిపేశారు. సకాలంలో పనులు పూర్తికాకపోతే లోతట్టు ప్రాంత పొలాలు వర్షపు నీటిలో మునుగుతాయని గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేసి ధర్నాకు సిద్ధమయ్యారు. అదే సమయంలో ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, సర్పంచ్ పగడాల హరిబాబురెడ్డి బుధవారం తిరుపతిలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిశారు. ఇక్కడి పరిస్థితిని వివరించారు. స్పందించిన కలెక్టర్ పని ప్రదేశంలో ఉన్న ఇసుకకు చలానా కట్టించి పనులు కొనసాగించుకునేలా చూడాలని తహసీల్దార్ ద్వారకానాథ్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. దీంతో రైతులు ధర్నాను విరమించుకున్నారు. రైతులు ధర్నా చేపడుతున్నారన్న సమాచారం అందుకున్న నాయుడుపేట సీఐ సంగమేశ్వరరావు దొరవారిసత్రం, ఓజిలి, నాయుడుపేట పోలీస్‌స్టేషన్ల నుంచి అదనపు బలగాలను పెళ్లకూరుకు తరలించారు. రైతులు ధర్నా విరమించుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

కండలేరు-శ్రీసిటీ పైపులైన్‌కు భూముల పరిశీలన





భూములను పరిశీలిస్తున్న భూ సేకరణ కలెక్టర్ కేపీ నరసింహులు, వెలికల్లు గ్రామ సభలో తహసీల్దార్

దక్కిలి : రాపూరు మండలంలోని కండలేరు నుంచి తిరుపతి జిల్లా శ్రీసిటీ వరకు నిర్మించనున్న పైపులైన్‌కు భూ సేకరణకు సంబంధించి బుధవారం అధికారులు దక్కిలి మండలంలోని పలు గ్రామాల్లో రైతుల భూములను పరిశీలించారు. ఇప్పటి వరకు ప్రభుత్వ భూముల్లో పైపులైన్ నిర్మాణం పూర్తయింది. అక్కడక్కడా రైతులు, ప్రయివేటు వ్యక్తులు నిర్మించిన భవనాలు, వివిధ ఆలయాలకు సంబంధించిన భూముల్లో పైపులైను నిర్మించాల్సి ఉంది. ఈ క్రమంలో పలు శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించారు. ఏపీఐఐసీ ఆదేశాల మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ సేకరణ) కేపీ నరసింహులు, తహసీల్దార్ ఎం.శ్రీనివాసులు తదితరులు పట్టా, ప్రభుత్వ, సెటిల్‌మెంట్ భూములను పరిశీలించారు.

వెలికల్లులో ఆలయాన్ని తొలగించొద్దు

కండలేరు -శ్రీసిటీ వరకు మంచినీటి పైపులైను నిర్మాణంలో భాగంగా వెలికల్లు వద్ద ఉన్న ఆంజనేయ స్వామి ఆలయాన్ని తొలగించవద్దని గ్రామస్తులు కోరారు. వెలికల్లులో బుధవారం నిర్వహించిన గ్రామసభలో పలువురు రైతులు, గ్రామస్తులు మాట్లాడారు. రైతులకు సబంధించిన భూములు నష్టపోతే వారికి నష్టపరిహారం ప్రభుత్వం ఇస్తుందని, ఆలయాలు దగ్గర పైపులైన్ అలైన్‌మెంట్‌ను మార్పులు చేస్తామని, ఇళ్లు, ప్రహరీ గోడలు కోల్పోతే వారందరికీ ప్రభుత్వం పరిహారం ఇస్తుందని అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం జరిగింది. భూముల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ సుబ్రమణ్యం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆదేశాలు రాగానే మత్స్యకార భృతి

– తిరుపతి జిల్లా మత్స్యశాఖ జేడీ నాగరాజ

సాక్షి ఎఫెక్ట్..



వాకాడు : నెల రోజులుగా సముద్రంపై ప్రతికూల వాతావరణం నెలకొనడంతో చేపల వేట సాగడం లేదు. ఒక్క చేప కూడా దొరక్కపోవడంతో మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాలను తెలియజేస్తూ ఈ నెల 26న సాక్షి దినపత్రికలో 'హోరు గాలి.. బోటు ఖాళీ' అన్న శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై జిల్లా మత్స్యశాఖ జేడీ నాగరాజ బుధవారం స్పందించారు. వాకాడు మండలంలోని సముద్ర తీర ప్రాంత గ్రామాలైన తూపిలిపాళెం, కొండూరుపాళెం, దుగ్గరాజపట్నం, అంజలాపురం, శ్రీనివాసపురం, పులింజేరివారిపాళెం, ఓడపాళెం, వైట్‌కుప్పం, మొనపాళెం, చినతోట, పూడికుప్పం, రాయిదొరువు, నవాబుపేట గ్రామాల్లో సుమారు 6 వేల మంది మత్స్యకారులు సముద్రంలో చేపల వేట ద్వారా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. నెల రోజులుగా సముద్రంపై ఏర్పడిన ప్రతికూల వాతావరణం, తుపాన్ తదితరాల వల్ల విపరీతమైన గాలి, ఆటుపోట్లతో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లడంలేదన్నారు. ఈ ఏడాది మత్స్యకారులకు అందాల్సిన వేట విరామ భృతి వివరాలు అధికారులకు పంపించామని వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాలు రాగానే క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు భృతి అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

